పంట రుణం రెన్యూవల్‌కు డబ్బులు డిమాండ్
• బ్యాంకు అధికారులతో రైతుల వాగ్వాదం
7లో..
శిక్షపడే విధంగా నేర పరిశోధన జరగాలి
• సమీక్ష సమావేశంలో సీపీ

మొక్కలు నాటిన డీఆర్‌డీవో



మొక్కలు నాటుతున్న డీఆర్‌డీవో

హాజీపూర్, ఆగస్టు 22: నర్సింగాపూర్‌లోని రాజ రాజేశ్వర రైసుమిల్లు వద్ద నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా గురువారం డీఆర్‌డీవో కిషన్ మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఎంపీడీవో మధుసూదన్, మల్లయ్య, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి స్వరూప, మిల్లు యాజమాని రాజేశం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

ఏసీసీ, ఆగస్టు 22: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మంచిర్యాల సీఐ బన్సీలాల్ అన్నారు. గురువారం శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని పాఠశాల సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ జోబిన్, డీన్ రాజ్‌కుమార్, ఏవో విలాస్, జోనల్ ఇన్‌చార్జీ రాజేందర్, పీఈటీ కుమార్, పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్‌ఫీల్డ్ హైవేకు లైన్ క్లియర్

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు (ఫైల్)

- నెల రోజుల్లో పనుల ప్రారంభానికి కసరత్తు
- ఎకరాకు రూ. 20 లక్షలు పరిహారం
- ధరణిలో లేని భూములకు స్పష్టత కరువు
- పంటలు వేయవద్దని రైతులకు సూచనలు

మంచిర్యాల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల- వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. జాతీయ రహదారి పనులను నెల రోజుల్లోపు ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. నాగపూర్ నుంచి విజయవాడ నేషనల్ హైవేలో భాగంగా మంచిర్యాల వయా మంథని మీదుగా వరంగల్ వరకు రహదారి నిర్మాణానికి ప్రతిపాదించారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా ఎకరాకు రూ.20 లక్షలు ఇచ్చేందుకు అధికారులు అంగీకారం తెలిపారు. నేషనల్ హైవేకు మార్గం సుగమం కావడంతో నిర్వాసిత భూముల్లో వానాకాలం పంటలు వేయవద్దని సంబంధిత రైతులకు సూచించినట్లు తెలిసింది. జాతీయ రహదారి కింద ముంపునకు గురవుతున్న భూముల్లో కొన్ని ధరణిలో అందుబాటులో లేని కారణంగా వాటికి పరిహారం చెల్లించే విషయంలో ఇప్పటి వరకు స్పష్టత రాలేదు. దీంతో సంబంధిత రైతులు ఆందోళన చెందుతున్నారు.

• ఆ భూములపై స్పష్టత ఏదీ...?

మంచిర్యాల-వరంగల్ హైవే నిర్మాణం కింద జైపూర్ మండలంలో సుమారు 110 హెక్టార్ల భూ సేకరణ జరగాల్సి ఉంది. ఇందారం గ్రామ శివారులోని నర్వా నుంచి పౌనూర్, గోపాల్‌పూర్ వరకు రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 14 గ్రామాల్లోని 110 హెక్టార్ల భూములు ముంపునకు గురవుతుండగా ధరణిలో లేని భూములకు పరిహారం చెల్లించే విషయంలో అధికారులు స్పష్టత ఇవ్వలేదు. ధరణిలో ఉన్న భూములకే చట్ట ప్రకారం పరిహారం చెల్లిస్తామని అధికారులు చెబుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సంబంధిత రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా సాదా బైనామాను ఆన్‌లైన్ చేసుకోవడానికి రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయలేదు. మరోవైపు ధరణి పోర్టల్‌లోనూ నమోదు చేయలేదు. దీంతో సంబంధిత రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ఇదిలా ఉండగా ధరణిలో లేని భూములను భౌతికంగా పరిశీలించి, పూర్తిస్థాయి విచారణానంతరం ప్రభుత్వపరంగా అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా పరిహారం అందేలా చూస్తామని అధికారులు చెబుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయమై రైతుల్లో నమ్మకశ్యం కనిపించడం లేదు. జాతీయ రహదారి కింద కోల్పోతున్న భూముల విషయంలో ధరణిలో లేకపోయినా పరిగణలోకి తీసుకోవాలని, సాగులో ఉన్న ప్రతీ ఒక్కరికీ పట్టా భూముల మాదిరిగా నిర్ణీత పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రహదారి కింద ముంపునకు గురయ్యే భూముల ధరలు ఎకరాకు కనీసం రూ.40 లక్షలు పలుకుతున్నా యని, అధికారులు నిర్ణయించిన విధంగా కాకుండా మార్కె ట్ విలు వకు మూడు రెట్లు పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకో వాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు ముంపు రైతులు ఇటీవల కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యలు విన్న కలెక్టర్ పరి హారం విషయమై ఎన్ హెచ్ అధికారులతో మాట్లాడి పరిష్క రించే విధంగా కృషి చేస్తానని హామీ కూడా ఇచ్చినట్లు రైతులు పేర్కొన్నారు.

కొనసాగుతున్న భూ సేకరణ ప్రక్రియ

మంచిర్యాల-వరంగల్ ఫోర్‌లేన్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పూర్తయితే ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల మధ్య రవాణా సౌకర్యాలు మరింతగా మెరుగు పడనున్నాయి. ఈ హైవే కోసం భూ సేకరణ ప్రక్రియ జరుగుతున్నందున రైతులకు పరిహారం చెల్లించాలని సం బంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. ఆర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా భూములు కోల్పో తున్న రైతులకు ఎకరాకు దాదాపు రూ.20 లక్షల వరకు పరిహారం అందే అవకాశం ఉందని, ఆ మేరకు రైతులను ఒప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రతీ మండలంలో గ్రామాల వారీగా సేకరించాల్సిన భూమిని హైవే అథారిటీకి అప్పగించే చర్యలు ప్రారంభమయ్యాయి. భూసేకరణ, పరిహారం చెల్లింపులు త్వరితగతిన పూర్తిచేసి, రహదారి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.

ఇండ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా



ధర్నా చేస్తున్న వారితో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు

బెల్లంపల్లి, ఆగస్టు 22: నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని గురువారం ఇందిరమ్మ కాలనీకి చెందిన పలువురు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే రెవెన్యూ అధికారులు కూల్చివేయడం సరైంది కాదన్నారు. కూల్చివేతతో ఆర్థికంగా నష్టపోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకులు కారుకూరి రాంచందర్ ధర్నా చేస్తున్న వారితో మాట్లాడారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పడంతో ధర్నా విరమించారు.

బెల్లంపల్లి తహసీల్దార్ బదిలీ

బెల్లంపల్లి, ఆగస్టు 22: బెల్లంపల్లి తహసీల్దార్ ప్రసాద్‌ను బదిలీ చేస్తూ గురువారం రాత్రి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్ కార్యాల యం సీ సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. బెల్లంపల్లి తహసీల్దార్‌గా బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న జోత్స్నను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కలెక్టరేట్ ఎదుట ఎస్సీ మోర్చా నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ మోర్చా నాయకులు

నస్పూర్, ఆగస్టు 22: ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు అందించారు. నాయకులు మాట్లాడుతూ ఎస్సీ డిక్లరేషన్ పేరుతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయారన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం కింద ప్రతీ కుటుంబానికి రూ.12 లక్షలు, ఇల్లు నిర్మించుకోడానికి రూ.5 లక్షల సహాయం చేయాలన్నారు. ఎస్సీ ఉప కులాలకు, మాల, మాదిగ కార్పొరేషన్లకు ఏడాదికి రూ.750 కోట్ల నిధులు కేటాయించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్, నాయకులు మిట్టపల్లి మొగిలి, నాగుల రాజన్న, వెంకన్న, జాడి నరేందర్, రాజు, విజయ్, చంద్రయ్య, నరేష్ పాల్గొన్నారు.

నేతకాని హక్కుల సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలి

దండేపల్లి, ఆగస్టు 22: నేతకాని కులస్తుల హక్కుల సాధనే ధ్యేయంగా కలిసికట్టుగా ఉద్యమించి హక్కులను సాధించుకునే విధంగా కృషి చేయాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గోళ్ళ రాజమల్లు పిలుపునిచ్చారు. గురువారం ద్వారకలో సంఘం గ్రామ కమిటీని ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో నేతకానిలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మేకల సత్యనారాయణ, దుర్గం శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా మురిమడుగుల దేవయ్య, ఉపాధ్యక్షులుగా రాజేష్, సురేష్, సహాయ కార్యదర్శిగా జానీ, మల్లేష్, కోశాధికారిగా అశోక్, ప్రచార కార్యదర్శిగా సుభాష్, రాజేష్‌లను ఎన్నుకున్నారు. మండల ఇన్‌చార్జీలు ఇస్తాకర్, సాయికుమార్, నాయకులు గంగన్న, రాజ్‌కుమార్, తిరుపతి, గంగారం, వెంకటేష్ పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై విద్యార్థినులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సఖీ సెంటర్ నిర్వాహకురాలు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 22 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థినులకు గురువారం సఖీ సెంటర్‌లో మహిళా చట్టాలపై ఆ సెంటర్ నిర్వాహకురాలు శ్రీలత అవగాహన కల్పించారు. గృహహింస, వరకట్న వేధింపులు, పనిచేసిన చోట వేధింపులు, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ వాటిపై నమోదయ్యే కేసులు, చట్టాలపై వివరించారు. ఎలాంటి సమస్య తలెత్తినా సఖీ సెంటర్ మహిళా హెల్ప్‌లైన్ నెంబర్లు 181, 1098, 100లకు కాల్ చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సఖీ సెంటర్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రతీ పాఠశాల నుంచి 5 ఇన్‌స్పైర్ నామినేషన్‌లు పంపాలి

ఏసీసీ, ఆగస్టు 22: జిల్లాలోని ప్రతీ పాఠశాల నుంచి ఐదు ఇన్‌స్పైర్ నామినేషన్‌లు పంపించాలని డీఈవో యాదయ్య అన్నారు. గురువారం ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో డీఈవో మాట్లాడారు. ఇప్పటి వరకు కేవలం 34 పాఠశాలల నుంచి 156 నామినేషన్‌లు వచ్చాయన్నారు. ఆగస్టు 31లోపు అన్ని పాఠశాలలు ఐదు నామినేషన్‌ల దాఖలు పూర్తి కావాలని ఆదేశించారు. ప్రాజెక్టుల నమోదుల్లో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఏర్పడితే జిల్లా సైన్స్ అధికారి మధుబాబును సంప్రదించాలని సూచించారు. సెక్టోరియల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ మూర్తి, ఎంఈవో జాడి పోచయ్య, సైన్స్ అధికారి మధుబాబు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి రాణించాలి

కోటపల్లి, ఆగస్టు 22: విద్యార్థులు బాగా చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని మండల నోడల్ అధికారి మల్లోజుల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తరగతి గది బోధనను ఆయన పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. పాఠ్యాంశాల బోధన, సిలబస్, అవగాహన, ప్రాజెక్టు వర్కు తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్య ప్రాముఖ్యతపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో





మంచిర్యాల, బెల్లంపల్లి ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, చిన్నయ్య

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 22: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. రైతుల రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు గురువారం టీటీడీ కల్యాణ మండపం సమీపంలో బీఆర్ఎస్ నేతలు రైతుధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. దివాకర్‌రావు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే రైతులందరి రుణాలను మాఫీతోపాటు రూ.15వేల రైతు భరోసాను అందిస్తామని హామీ ఇచ్చారని, కానీ దాన్ని నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. 70లక్షల మంది రైతులకు రుణమాఫీ కావాల్సివుండగా కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రుణాలను మాఫీ చేయాలని, లేదంటే రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి దివాకర్ రావు, నేతలు క్షీరాభిషేకం చేశారు. మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదే సత్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దండేపల్లి: అర్హులైన రైతులందరికీ ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దండేపల్లిలో పార్టీ నాయకులు, రైతులు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలన్నారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ లింగన్న, పార్టీ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

హాజీపూర్: రైతులందరికీ రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పేర్కొన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను, రైతులను మోసం చేస్తుందన్నారు. హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు జీవన్‌రావు, నాయకులు శ్రీనివాస్, నయీం, వెంకటేష్, మల్లారెడ్డి, బుచ్చయ్య పాల్గొన్నారు.

బెల్లంపల్లి: రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజలు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మవద్దని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతు లను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. సుదర్శన్, బడికెల శ్రావణ్, గణేష్, మోహన్ పాల్గొన్నారు.

చెన్నూరు: రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా మోసం చేస్తుందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు.

కన్నెపల్లి: రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ సత్యనారాయణ మాట్లాడుతూ రుణమాఫీ చేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వెంటనే రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. నాయకులు మహేష్‌గౌడ్, రాజలింగు, గణేష్, రాములు, జయన్న, భీమయ్య,దేవాజీ, రాజేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

భీమారం: రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని ఆవడం ఎక్స్‌రోడ్డు జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆర్ఐ స్రవంతికి వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, నాయకులు లక్ష్మణ్, మధునయ్య, రాము, మణిదీప్, రాజ్‌కుమార్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నూరులో తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాసిపేట: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. మాజీ జెడ్పీటీసీ చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ రాంచందర్, మంజులరెడ్డి, నాయకులు లక్ష్మణ్, వాసుదేవ్ పాల్గొన్నారు.

జన్నారం: రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ అరకొరగా రుణమాఫీ చేసి రైతులను మోసం చేసిందన్నారు. మాజీ జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ విజయదర్మ, నాయకులు జనార్దన్, మున్వర్ అలీఖాన్, ఫజల్‌ఖాన్, సంతోష్, రాజేష్ యాదవ్, పాల్గొన్నారు.

బెల్లంపల్లి(తాండూర్): ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని తాండూర్ ఐబీలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఆంక్షలు పెడుతూ రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. దత్తుమూర్తి, ప్రణయ్, కిష్టఫర్ పాల్గొన్నారు.

నెన్నెల: రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అర్హు లైన చాలా మందికి రుణ మాఫీ కాలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రూ. 2 లక్షల రుణం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సున్నం రాజు, రాంచం దర్, ఎండీ ఇబ్రాహీం, తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్, చీర్ల మొండన్న, పూదరి అంజన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, ఆగస్టు 22: గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం పట్టణంలోని బజార్ ఏరియా ఉన్నత పాఠశాల, మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగారు. విద్యార్థులు నాణ్యతగా ఉండడం లేదని చెప్పడంతో నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ యేడు పదో తరగతి ఫలితాల్లో పాఠశాలను ముందుంచాలన్నారు. అనంతరం 31వ వార్డులో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. పట్టణంలోని 29వ వార్డులో వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులను చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్ గెల్లి రాజలింగు, కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

ఏసీసీ, ఆగస్టు 22: సాధారణ విద్యార్థులతో సమానంగా ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని డీఈవో యాదయ్య అన్నారు. గురు వారం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు ఉపకరణాల పంపిణీకి ఏర్పాటు చేసిన నిర్ధారణ పరీక్షలను ప్రారంభించి మాట్లాడారు. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. మనోధైర్యం కోల్పోకుండా ఎంచుకున్న లక్ష్యా న్ని సాధించాలన్నారు. కార్యక్రమానికి 185 మంది దివ్యాంగ విద్యార్థులు హాజరయ్యారని, అవసరమైన వారికి వీల్‌చైర్‌లు, వినికిడి యంత్రాలు అందజేస్తామన్నారు. కోఆర్డినేటర్ చౌదరి, ఎంఈవో పోచయ్య, సత్యనారాయణమూర్తి, మధుబాబు, డాక్టర్ రూపేష్‌కుమార్, శివప్రతాప్ పాల్గొన్నారు.

టింకరింగ్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నెన్నెల: పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఈవో యాదయ్య అన్నారు. ఆవడం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ సెన్సార్స్, రోబో, స్మార్ట్ ఇరిగేషన్ ఆవిష్కరణలను పరిశీలించారు. డీఈవో మాట్లాడుతూ జిల్లాలోని ఎని మిది స్కూళ్లలో పది లక్షలతో ప్రభుత్వం ఆధునిక పరికరాలతో టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పుల కు అనుగుణంగా మేథస్సుకు పదును పెట్టి తద్వారా కొత్త ఆవిష్కరణలకు తెర తీయాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న హెచ్‌ఎం రాజ్యలక్ష్మి కృషి ని కొనియాడారు. జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, మండల నోడల్ అధికారి దండనాయకుల ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

వేమనపల్లి, ఆగస్టు 22: మంగెనపల్లి, రాజారాం గ్రామా ల్లోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్కె మోహన్ డిమాండ్ చేశారు. గురువారం పాఠశాలలను సందర్శిం చారు. కేవలం 3 గంటలే కొనసాగుతున్నాయన్నారు. ఉపా ధ్యాయులు దూర ప్రాంతాల్లో ఉంటూ నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

ఎఫ్‌ఆర్‌సీ కమిటీ ఎన్నిక

బుయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఫారెస్టు రైట్స్ కమిటీని ఎన్నుకున్నారు. అటవీ శాఖ ఎఫ్ఎస్‌వో రాందాస్, బీట్ ఆఫీసర్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీలో చైర్‌పర్సన్‌గా మల్లేశ్వరి, కార్యదర్శిగా మడె సతీష్, 13 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. గ్రామస్థులు బైరి సత్యనారాయణ, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

మందమర్రిరూరల్, ఆగస్టు 22 : ఆదర్శ పాఠశాలను గురువారం ఎంపీడీవో రాజేశ్వర్ పరిశీలించారు. వంట గదిని పరిశీలించి గదిని పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ప్రిన్సిపాల్ జయకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని బొక్కలగుట్ట, అందుగులపేట గ్రామాల్లో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, ఏపీవో రజియాసుల్తానా, పంచాయతీ కార్యదర్శి విద్యాలత, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరం

భీమారం, ఆగస్టు 22: మండల కేంద్రంలోని బీసీ కాలనీ, యాదగూడెం, కొత్తగుడిసెలు కాలనీల్లో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

హాజీపూర్, ఆగస్టు 22: గుడిపేట గ్రామానికిచెందిన ఎండీ మహమూద్(58) చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందినట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు. మహమూద్ ఉదయం కూలీకి వెళ్లి తిరిగి గుడిపేటకు రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. వెంటనే అతన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు తెలి పారు. మృతుడికి ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బురదలో దిగబడిన బస్సు

వీర్నపల్లి, ఆగస్టు 22: మండల కేంద్రంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డును తవ్వి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వదిలేయడంతో వర్షాలకు ప్రధానరహదారి బురదమయంగా మారింది. రోడ్డంతా బురదతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం ఉదయం వన్‌పల్లి వెళ్తున్న ఆర్టీసీ బస్సు బురదలో దిగబడిపోయింది. దీంతో ప్రయాణికులు అంతాబస్సులో నుంచిదిగారు. అక్కడేరైతు ధర్నా పాల్గొనేం దుకువచ్చిన బీఆర్ఎస్‌నాయకులు బస్సును వెనకనుంచి నెడుతూ బురదలో నుంచి బయటకుతీశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వీర్నపల్లి మండల ప్రజలు బురదరోడ్డుతోఇబ్బందులుపడుతున్న పట్టించుకునేవారులేరని వాపోయారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడిని కాపాడిన పోలీసులు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 22: పట్టణానికి చెందిన హరిదాస్ సాయి కృష్ణ (29) అనే వ్యక్తి ఏసీసీ ఏరియా సమీపంలో రైలు పట్టాలపై పడుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కానిస్టేబుల్స్ సత్యనారాయణ, రాజ్‌కుమా ర్‌లు కాపాడారని సీఐ బన్సీలాల్ తెలిపారు. గురువారం సాయంత్రం సాయికృష్ణ ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నాడంటూ 100కు కాల్ రావడంతో సిబ్బంది అక్కడికి చేరుకొని కాపాడారని సీఐ తెలిపారు. సాయికృష్ణను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు ప్రభుత్వాసుపత్రిలోని డీ అడిక్షన్ సెంటర్‌కు పంపించామని సీఐ చెప్పారు. సకాలంలో స్పందించి యువకుడి ప్రాణాలను కాపాడిన సిబ్బందికి సీఐ రివార్డును అందించి అభినందించారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 22: పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో గురువారం రాజధాని సూపర్‌ఫాస్ట్ రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ తెలిపారు. 1వ నెంబర్ ప్లాట్‌ఫారం నుంచి 2వ ప్లాట్‌ఫారం మీదకు వెళ్లేందుకు పట్టాలు దాటుతుండగా రైలు వచ్చేది చూసుకోలేదని, అతన్ని రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని ఆయన చెప్పారు. ఎలాంటి ఆధారాలు లభించలేదని, 40 నుండి 45 యేండ్ల మధ్య వయసు ఉంటుందని, మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీలో భద్రపరిచామని ఆయన తెలిపారు. సంబంధికులు ఎవరైనా ఉంటే సెల్: 9490871784, 8712580664 నెంబర్లను సంప్రదించాలన్నారు. జీఆర్‌పీ ఎస్సై సుధాకర్ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇరాక్ రోడ్డు ప్రమాదంలో మండల వాసి మృతి


రాజమల్లు (ఫైల్)

జన్నారం, ఆగస్టు 22: మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన సంపంగి రాజమల్లు (35) ఇరాక్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రాజమల్లు గత ఏడు సంవత్సరాల నుంచి ఇరాక్‌లో కూలీ పనులు చేస్తున్నాడు. బుధవారం ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయన స్నేహితులు కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని త్వరగా గ్రామానికి తీసుకురావాలని కుటుంబీకులు, గ్రామస్థులు కోరారు.

గృహహింస కేసులో నిందితుడి రిమాండ్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 22: గృహహింస కేసులో నస్పూర్‌కు చెందిన లగిశెట్టి సందీప్‌కు మంచిర్యాల స్పెషల్ జేఎఫ్‌సీఎం (ఎక్సైజ్) మెజిస్ట్రేట్ ఉపనిషద్విని 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చారని మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ కె.నరేష్ కుమార్ తెలిపారు. నిందితుడిపై 2016లో గృహహింస కేసు నమోదైంది. కోర్టుకు హాజరు కాకుండా విదేశాల్లో ఉంటుండటంతో అతనిపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ అయింది. ఈ నెల 20న ఇండియాకు వస్తూ చెన్నై ఏయిర్‌పోర్టులో పట్టుబడ్డాడని సీఐ తెలిపారు. అతన్ని ఎస్‌బీడబ్ల్యూ టీం ఎస్సై ఎస్.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ నిసార్ చెన్నైకి వెళ్లి అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించడంతో లక్షెట్టిపేట జైలుకు పంపించామని సీఐ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని సింగరేణి కార్మికుడి మృతి


రంజిత్ కుమార్(ఫైల్)

ఓదెల, ఆగస్టు 22: పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పొత్కపల్లి చెరువు మూలమలుపు వద్ద గురువారం ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో సీసీ నస్పూర్ కాలనీకి చెందిన పెంద్రు రంజిత్ కుమార్ అలియాస్ రఘు(39) అనే సింగరేణి కార్మికుడు మృతి చెందాడు. అత్తగారి గ్రామమైన జీలకుంటలో కొడుకు బారసాల ఉండగా నస్పూర్ కాలనీ నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. జమ్మికుంట నుంచి సుల్తానాబాద్ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు పొత్కపల్లి ఊర చెరువు మూల మలుపు వద్ద ఢీకొంది. ఈ సంఘటనలో రంజిత్ కుమార్ తీవ్ర గాయాలకు గురికాగా సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

కోదండరాంను కలిసిన నాయకులు

బెల్లంపల్లి, ఆగస్టు 22 : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ నాయకుడు దుర్గం గోపాల్ హైద్రాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కోటపల్లి, ఆగస్టు 22: మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి అన్నారు. నాటుదాం ఒక మొక్క అమ్మపేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా కోటపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఏపీవో బాలయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సరిత, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్నారం: నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని దేవునిగూడ గ్రామంలో ఎంపీడీవో శశికళ మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఎంపీవో జలందర్ పాల్గొన్నారు.

మందమర్రిలో పర్యటించిన కలెక్టర్

మందమర్రిటౌన్, ఆగస్టు 22 : మందమర్రిమున్సిపాలిటీ కార్యాలయాన్ని గురువారం కలెక్టర్ కుమార్‌దీపక్ పర్యటించారు. మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం 1,2 వార్డులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ .డ్రైనేజీల్లోని చెత్తా,చెదారం, మురుగునీటిని తొలగించాలన్నారు. సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకొంటామన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుమతి, అసిస్టెంట్ ఇంజనీర్ అచ్యుత్ పాల్గొన్నారు.

పంటరుణం రెన్యూవల్‌కు డబ్బులు డిమాండ్

- బ్యాంకు అధికారులతో రైతుల వాగ్వాదం

జన్నారం, ఆగస్టు 22 : మంచిర్యాల జిల్లా జన్నారం ఎస్‌బీఐలో పంటరుణం రెన్యూవల్ చేసేందుకు కాంట్రాక్టు ఉద్యోగి సాయిరామ్ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని గురువారం ఎస్‌బీఐ మేనేజర్‌తో రైతులు వాగ్వాదానికి దిగారు. మండలంలోని హాస్టల్ తండాకు చెందిన గిరిజన రైతు ఎర్రయ్యకు రూ. 1.50 లక్షల రుణమాఫీ వచ్చింది. మళ్లీ రుణం తీసుకునేందుకు ఎర్రయ్య రెండు రోజుల నుంచి బ్యాంకుకు వెళ్తున్నాడు. బ్యాంకులో అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్‌కు అసిస్టెంట్‌గా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగి సాయిరామ్ రూ. 20 వేలు ఇస్తేనే రుణాన్ని రెన్యువల్ చేస్తానని చెప్పాడు. దీంతో చేసేది లేక ఎర్రయ్య రూ.15 వేలు గురువారం మధ్యాహ్నం సాయిరామ్‌కు ఇచ్చాడు. ఇది గమనించిన మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు సాయిరామ్‌ను నిలదీశారు. సాయిరామ్ రైతుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని, ఈ విషయం తెలిసినా బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ముజాఫర్ ఆలీఖాన్, రైతులు ఆరోపించారు. బ్యాంకులో గొడవ జరుగుతున్న విషయం తెలిసిన పోలీసులు సాయిరామ్‌ను స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఎస్‌బీఐ మేనేజర్ మహేష్‌ను సంప్రదించగా సాయిరామ్ 15 సంవత్సరాల నుంచి అగ్రికల్చర్ లోన్‌కు సంబంధించిన ఎఫ్ఎస్‌వోగా పనిచేస్తున్నాడని, రైతుల వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేసిన విషయం తన దృష్టికి రాలేదని, ఈ విషయంలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.


బ్యాంకు అధికారులతో వాగ్వాదం చేస్తున్న రైతులు

పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

నస్పూర్, ఆగస్టు 22: నస్పూర్ పట్టణంలోని పలు పాఠశాల విద్యార్థులకు గురువారం మానవ జీవితం, ఆరోగ్యం, సమాజంపై డ్రగ్స్, గంజాయి ప్రభావం అంశాలపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీ లను నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు పోటీల ను ఏర్పాటు చేసినట్లు ఎస్సై సుగుణాకర్ తెలిపారు.


పోటీలను పరిశీలిస్తున్న ఎస్సై సుగుణాకర్

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

భీమారం, ఆగస్టు 22 : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళ సాధికారక హబ్ ఫైనాన్షియల్ లిటరసీ లిప్సిక అన్నారు. గురువారం భీమారంలో బేటి పడావో బేటి బచావో పథకం, లింగ సమా నత్వం, లింగనిర్ధారణ, మహిళల హెల్ప్‌లైన్ 1930, పోలీస్ 100, సుకన్య సమృద్ధి యోజన పథకం తది తర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో హెడ్మాస్టర్ సుధాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం

బెల్లంపల్లి, ఆగస్టు 22: పట్టణంలోని సింగరేణి కళావేదికలో రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జానపద దినోత్సవాన్ని కళాకారులు ఘనంగా జరుపుకు న్నారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కళలను బతికించడానికి కృషి చేస్తున్నామన్నారు.

డ్రైనేజీలు లేక ఇబ్బందులు

మందమర్రి టౌన్, ఆగస్టు 22 : పట్టణంలోని 6వ వార్డు ఊరు రామకృష్ణాపూర్‌లో డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు నివాసాల్లోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారుల పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రైళ్లను ఆపాలని డీఆర్ఎంకు వినతి


డీఆర్ఎంకు వినతి పత్రం ఇస్తున్న ఫోరం నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 22: రైల్వే డీఆర్ఎం భారతీష్‌కుమార్ జైన్ గురువారం పెద్దపల్లి రైల్వేస్టేషన్‌కు రాగా నార్త్ తెలంగాణ రైల్వే ఫోరం నాయకులు పలు రైళ్లను ఆపాలని వినతి పత్రం అందించారు. ఫోరం వైస్ ప్రెసిడెంట్ అజయ్‌క్రాంత్‌సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి టూ నిజామాబాద్, కాజీపేట టూ సిర్పూర్ కాగజ్‌నగర్ పరిధిలో నూతన రైళ్లను నిలుపుదల చేయాలని, రైళ్ల సంఖ్యను పెంచాలని కోరారు. తిరుపతి టూ కరీంనగర్ నడిచే రైలును ఐదు రోజులు నడిపించాలని కోరారు. పెద్దపల్లి, మ ంచిర్యాల, రేచినిరోడ్డు, మందమర్రి, జమ్మికుంట, బెల్లంపల్లి ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్‌లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపాలని కోరారు.

ఘనంగా గణపతి హోమం


హోమంలో పాల్గొన్న భక్తులు

నస్పూర్, ఆగస్టు 22: నస్పూర్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మి గణపతి దేవాలయంలో సంకట హర చతుర్థిని పురస్కరించుకుని గురువారం గణపతి హోమం నిర్వహించారు. భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేశారు. ఆలయ ప్రధానార్చకులు గంగారపు వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో గణపతి హోమం, గణపతి పూజ, పూర్ణహుతి, ద్రవ్యాభిషేకం, సాయంత్రం స్వామి వారికి నెయ్యితో అభిషేకం నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రావు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

హాజీపూర్, ఆగస్టు 22: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముల్కలలో గురువారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆపరేషన్‌లు అవసరమైన 40 మందిని గుర్తించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించారు. శిబిరాన్ని అదనపు కలెక్టర్ మోతిలాల్ సందర్శించారు. క్యాంపు చైర్మన్ డేగ బాపు, రాకేష్‌రెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ నగర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జ్యోతి వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో పీవీఆర్ఐ హైద్రాబాద్ కంటి ఆసుపత్రి సహకారంతో కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. శిబిరంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రభాకర్, వార్డు ప్రెసిడెంట్ రాజారం, వికాస సంసస్థ డైరెక్టర్ అర్పిత ,దేవాదాస్, సత్యనారాయణ, సుజాత, సుమ, రజిత తదితరులు పాల్గొన్నారు.

నేరస్థులకు శిక్ష పడే విధంగా నేర పరిశోధన జరగాలి

నేర సమీక్ష సమావేశంలో సీపీ శ్రీనివాస్

కోల్‌సిటీ, ఆగస్టు 22: నేరస్థులకు శిక్షలు పడేలా అవసరమైన ఆధారాలు సేకరించే దిశగా నేర పరిశోధన జరుగాలని, ప్రతి సీడీ ఫైల్‌ను, అందులోని డాక్యుమెంట్‌ను పరిశీలించి చార్జ్‌షీట్‌ను ఫైల్ చేయాలని సీపీ శ్రీనివాస్ సూచించారు. గురువారం కమిషరేట్‌లో బెల్లంపల్లి సబ్ డివిజన్ క్రైమ్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని, పోక్సో, ఎస్‌సీ, ఎస్‌టీ కేసులు త్వరితగతిన విచారణ జరిపి చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతీ ఫైల్‌లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ సీడీ ఫైల్ పొందుపరచాలన్నారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని సీపీ అధికారులకు సూచించారు. ఎస్‌సీ, ఎస్‌టీ, మహిళలకు సంబంధించి కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్, నింతరం పెట్రోలింగ్‌తోపాటు సాంకేతిక వ్యవస్థను కూడా వినియోగించుకోవాలన్నారు. డయల్ 100 పిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఎస్‌బీడబ్ల్యూలను మూడంచెల పద్ధతి ద్వారా పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. కమిషనరేట్ పరిధిలో మొదటి దశ, రెండు రాష్ట్రాల పరిధిలో రెండో దశ, ఇతర రాష్ట్రాలకు సంబంధించి మూడో దశగా విభజించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి అమలు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, పాన్‌షాపులు, కిరాణాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకస్మిక తనిఖీ చేసి గం జాయి, ఇతర మత్తు పదార్థాల రవాణాను అరి కట్టాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సీ రాజు, ఎస్‌బీ ఏసీపీ రాఘవేంద్రరావు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న బెల్లంపల్లి సబ్ డివిజన్ అధికారులు

అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి

● ఈసీఐఎల్ ప్రతినిధి ఆర్ రమేష్

ఆసిఫాబాద్, ఆగస్టు 22: జిల్లాలో సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఈసీఐఎల్ ప్రతినిధి ఆర్ రమేష్ అన్నారు. గురువారం సీఎస్ఆర్ నిధులతోచేపట్టి కొనసాగుతున్న పనుల పురోగతిని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే, అదనపుకలెక్టర్ దీపక్‌తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ ప్రతినిధి మాట్లాడుతూ జిల్లాలో సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభి వృద్ధి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. కేజీబీవీ,పీవీటీజీపాఠశాలను సందర్శించి ఆయాపాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధిపనులను పరిశీలించారు. రూ.34.08లక్షల నిధులతో జిల్లాలో 15కేజీబీవీల్లో 500డ్యూయల్‌డెస్క్‌లను అందించామని, రూ.36.15లక్షలతో పీవీఈజీ, ప్రభుత్వబాలుర గురుకుల పాఠశాలలో తరగతిగదులు, భోజనశాల, వంటశాల, నీటిసరఫరామోటార్లు, మూత్రశాలలు, సౌచాలయాల మరమ్మతు పనులు చేపట్టి పురోగతిలో ఉన్నాయన్నారు. మిగితా పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వాంకిడి, ఆగస్టు 22: మండలంలో 33కేవీవిద్యుత్ సరఫరాలో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 1గంటనుంచి 3గంటలవరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈశ్రీకాంత్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఘనంగా మాజీజడ్పీటీసీ జన్మదిన వేడుకలు

వాంకిడి, ఆగస్టు 22: వాంకిడిమాజీజడ్పీటీసీ అజయ్‌కుమార్ జనద్మినవేడుకలను గురువారం ఆర్‌ఎంపీ, పీఎంపీ, డైలీక్రికెట్‌యూత్, తదితరసంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా నిర్వహంచారు. ఈసందర్భంగా కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో ఆయాసంఘాల నాయకులు తుకారాం, వినోద్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రావణమాసం నగర భోజనం

సిర్పూర్(యు), ఆగస్టు 22: మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రావణమాసం నగరభోజనాలు కొనసాగుతున్నాయి. గురువారం మండలకేంద్రంలో శ్రావణ మాసం నగరభోజన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మండల కేంద్రానికి చెందిన ప్రజలు స్థానిక హన్మాన్-సాయిబాబా ఆలయం, మహదేవ్ ఆలయం, అవ్వల్ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి దేవతలకు నైవేద్యం సమర్పించారు. అందరూసుఖశాంతులతో ఉండాలనిమొక్కుకున్నారు. అనంతరం గ్రామస్థులు సహపంక్తిభోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆత్రం ఓంప్రకాష్, ఆత్రం గంగారాం, గోడం అమృత్‌రావు, పెందోర్ రాజు పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

సిర్పూర్(యు), ఆగస్టు 22: ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వీవోఏల సంఘం జిల్లాకార్యదర్శి జ్యోతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐకేపీవీవోఏలతో ప్రత్యేకసమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలముందు హామీఇచ్చిన విధంగా వివోఏలకు కనీసవేతనం 26000ఇవ్వాలని డిమాండ్‌చేశారు. 10లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయలన్నారు. పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో వీవోఏ మండల అధ్యక్షుడు ఆత్రం రవీందర్, సహాయకార్యదర్శి విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్‌చేయాలి

కౌటాల, ఆగస్టు 22: బదిలీఅయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టీయూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సోయం ఇందూరావ్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రశాంత్, భగవాన్, సఫల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఫిర్యాదుల స్వీకరణ

దహెగాం, ఆగస్టు 22: కుంచవెల్లి రైతువేదికలో శుక్రవారం నోడల్‌అధికారి మనోహర్ అధ్యక్షతన అవగాహన, ఫిర్యాదుల స్వీకరణ నిర్వహిస్తామని ఏఈవో ఆనంద్ తెలిపారు. హత్తిని, మొట్లగూడక్లస్టర్ల పరిధిలోని కుంచవెల్ల, భామానగర్, చంద్రపల్లి, కల్వాడ, మొట్లగూడ, రాంపూర్, దిగడ గ్రామాల రైతులు సద్వనియోగం చేసుకోవాలన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

తిర్యాణి/లింగాపూర్/జైనూర్/వాంకిడి/కెరమెరి, ఆగస్టు 22: ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండులక్షల రుణమాఫీని చేయాలని బీఆర్ఎస్ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. మండలంలో 8000వేల రైతుల ఖాతాలు ఉండగా 6000మందికి రుణమాఫీ జరిగిందని, అందరికీ వర్తించేలా చూడాలన్నారు. లింగాపూర్‌లో బీఆర్ఎస్‌నాయకులు రైతులతో కలిసి మండల కేంద్రంలోని బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. జైనూర్‌లో బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఇంతీయాజ్‌లాల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రధానరోడ్డుపై ధర్నా, భారీ ర్యాలీ నిర్వహించారు. వాంకిడిలో ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు రియాజ్ అలీకి వినతిపత్రం అందజేశారు. కెరమెరిలో డీటీ సంతోష్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. తిర్యాణిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు రమేష్, సుజాత, సరిత, రాజయ్య, లింగాపూర్‌లో మాజీవైస్ ఎంపీపీ గణపత్‌నాయక్, ఆత్మరాం, అనిల్‌ఆత్రం, ప్రేమ్‌కుమార్, గోవింద్, జైనూర్‌లోగ్రంథాలయ మాజీ చైర్మన్ కనకయాదవరావ్, మాజీఎంపీపీ కుంర తిరుమల, మాజీవైస్ ఎంపీపీచిర్లేలక్ష్మణ్, మాజీ ఎంపీటీసీలు, మాజీసర్పంచులు, వాంకిడిలో నాయకులు పెంటు, తుకారాం, రాజ్‌కుమార్, అశోక్, రాకేష్, రాజ్‌కుమార్, ప్రవీణ్, వినోద్, రాము, గౌరయ్య, అరుణ్, కెరమెరిలో ధృపతాబాయి,రూప్‌లాల్ నాయక్, రిజ్వాన్, జగన్నాథ్‌రావు, భీంరావుపాల్గొన్నారు.


వాంకిడిలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జైనూర్‌లో రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాఠశాలల్లో వైద్యశిబిరం

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 22: కాగజ్‌నగర్ మండలంలోని బట్టుపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం సిర్పూర్ పేపర్‌మిల్లు, స్మర్ష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్పీఎం ప్రతినిధులు తుమ్మ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్ము లక్ష్మీనారాయణ, కాంపెక్స్ హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయులు, వైద్యాధికారులున్నారు.

వాంకిడి: మండలంలోని చౌపన్‌గూడ కోలాం ఆశ్రమపాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించి 62 మందిపిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. కార్యక్రమంలో హెచ్ఈవో రవిదాస్, హెచ్ఎం దౌలత్‌రావు, కార్యదర్శి సంగీత, ఎంఎల్‌హెచ్‌పీ సుచరిత, ఏఎన్ఎం గోదావరి, జీవిత, ఆశా వర్కర్ జంగుబాయి పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో విద్యార్థులకు వైద్యపరీక్షలు


వాంకిడిలో నిర్వహిస్తున్న వైద్యశిబిరం


మహిళలకు చట్టాలపై అవగాహన

కౌటాల, ఆగస్టు 22: మహిళాచట్టాలపై అవగాహన కలిగి ఉండాలని షీటీం ఇన్‌చార్జి వెంకటేశ్వర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లో విద్యా ర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు హింస, ఈవ్‌టీజింగ్, సైబర్‌క్రైంలకు గురైతే వెంటనే షీటీంను సంప్ర దించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం వంటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏదైనా అత్యవసర సమయంలో 100కు కాల్ చేయాలని, షీటీం 8712670565ని సంప్రదిం చాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయ ణసింగ్,రమాదేవి, సునీత,రవీందర్ పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో


జగిత్యాల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడుదల చేస్తున్నారు. ఎస్సారెస్పీలోకి 4,472 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 51.023 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు ప్రాజెక్టు నుంచి 4,472 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

ప్రమాదకరంగా కర్రలోడ్ లారీలు


లారీ నుంచి జారుతున్న కర్రలు


రోడ్డుమీద జారి పడ్డ కర్రలు

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 22: కాగజ్‌నగర్‌లోని సిర్పూర్ పేపర్ మిల్లుకు వచ్చే కర్ర లారీలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మిల్లుకు కర్రతో వచ్చే లారీలు భారీ లోడ్ తీసుకొస్తున్నాయి. లోడ్ సరిగా లేని సందర్భంలో కర్రలు జారి కిందపడుతున్నాయి. గతంలో పలుమార్లు ఈవిధంగా లారీల నుంచి భారీగా కర్రలు రోడ్డుపై పడ్డ సందర్భాలున్నాయి. మిల్లు వద్ద నిలిచి ఉండే వాహనాలతో గతంలోనూ చిన్నచితకా ఘటనలు కూడా జరిగాయి. కొద్దిరోజుల కిందట కూడా ఈఎస్ఐ మూలమలుపు వద్ద కర్ర లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. మిల్లు లోనికి 12,14,16టైర్ల లారీలు భారీ లోడ్‌లతో వస్తున్నాయి. సుబాబుల్, వెదురు, నీలగిరి కర్రలతో 30నుంచి 40టన్నులు నింపుకొని తెస్తున్నారు. నిత్యం వందలాది లారీలు ఓవర్‌లోడ్‌తో కర్రను మిల్లుకు చేరవేస్తున్నాయి. ఓవర్ లోడ్ లారీ నుంచి కర్రలు కిందపడి పలువురికి తృటిలో ప్రమాదం తప్పింది. వంజీరి చెక్‌పోస్టు సమీపంలో బుధవారం లారీ కర్రలోడులోంచి ప్రమాదవశాత్తు కర్రలు కిందపడడంతో వెనకే బైక్‌పై వస్తున్న మసూద్‌పై పడి తీవ్ర గాయాలయ్యాయి. ఇప్పటికైనా అధికారులు మేలుకొని అధికలోడ్ కర్రలారీపై చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.


గాయపడిన మసూద్(ఫైల్)

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి


విద్యార్థులతో కంపెనీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

బెజ్జూరు, ఆగస్టు 22: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలకు ఎదగాలని బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీటెరిటరీ మేనేజర్ శ్రీరామ్ భూమన్న అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జడ్పీసెకండరీ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న పదిమంది విద్యార్థులకు ప్రగతిస్కాలర్‌షిప్ కింద ఒక్క విద్యార్థికి రూ.2500చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రవికిరణ్, డిస్ట్రిబ్యూటర్ సందీప్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

గ్రామాల్లో శివబోడి పూజలు


శివబోడి పూజలు చేస్తున ఆదివాసీలు

లింగాపూర్, ఆగస్టు 22: మండలంలోని జాముల్‌ధర గ్రామపంచాయతీలో గురువారం ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఆదివాసీలు శివబోడి పూజలను నిర్వహించారు. గ్రామాల్లో క్రిమికీటకాలు దోమలతో వ్యాధులు ప్రభలకుండా ప్రజలను కాపాడేందుకు శివబోడి దేవుని ప్రార్థిస్తామ న్నారు. క్యాక్రమంలో ఆయాగ్రామాల పటేల్‌లు దేవారీలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, ఆగస్టు 22: కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గమంత్రి శ్రీ శంతను ఠాకూర్‌ను ఢిల్లీలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కలిశారు. ఈసందర్భంగా జిల్లాలో బెంగాళీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకవచ్చారు. ఆయనవెంట బీజేపీ నాయకులున్నారు.


కేంద్రమంత్రితో ఎమ్మెల్యే హరీష్ బాబు

అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి: ఎస్పీ


మాట్లాడుతున్న ఎస్పీ డీవీ శ్రీనివాస్

ఆసిఫాబాద్, ఆగస్టు 22: జిల్లాలో అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఎస్పీడీవీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజుబుల్ పోలీసింగ్‌కు ప్రాముఖ్యత పెంచాలన్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. ప్రతిఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణా అరికట్టేందుకు నిఘా పెంచాలన్నారు. రోడ్డుప్రమాదాలు, సైబర్‌నేరాలపై వెంటనే స్పందించాలన్నారు. జిల్లాలో పోలీసు స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగితెలుసుకుని వాటిని త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, పశువుల అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం తరలింపు, మట్కా, నిషేధిత ఆన్‌లైన్ గేమింగ్, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. రానున్న గణేష్ నవరాత్రిఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా చూడాలన్నారు. అనంతరం ఉత్తమ సేవాపతకం పొందిన పోశెట్టి, గణేష్, సంజీవ్‌కుమార్, చిన్నయ్యను అభినందించారు. అలాగే విధుల్లో మంచి ప్రతిభకనబర్చిన రెబ్బెన సీఐ చిట్టిబాబు, జైనూరు సీఐ రమేష్, ఎస్సై డి రమేష్, కానిస్టేబుళ్లు ఇందన్, ఉమేశ్వర్‌కు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం ఇటీవలరెబ్బెన పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుదారుల్లో ఒకరికి ఫిట్స్‌వచ్చి ప్రాణాపాయస్థితిలో ఉన్నప్పుడు వారిని ఆసుపత్రికితీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, హారిక, రజిత, లావణ్యను అభినందించారు. సమావేశంలో ఏఎస్పీ ప్రభాకర్‌రావు, డీఎ స్పీలు సదయ్య, కరుణాకర్, సీఐలు, ఎస్సైలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం


ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, ఆగస్టు 22: రుణమాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలు ఆంక్షలు పెడుతూ రైతులను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. గురువారం కాగజ్‌నగర్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వరంగల్ డిక్లేరేషన్‌లో రూ.40వేల కోట్ల రుణ మాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం ఇప్పుడు మాత్రం 7వేలకోట్లు మాఫీచేయటం దారుణమన్నారు. గతంలో ఉన్న సీఎం కేసీఆర్ రూ.లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. సీఎం గద్దె దిగాలని సూచించారు. రైతులపై అక్రమకేసులను వెంటనే తొలగించాలన్నారు. రైతు రుణమాఫీ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు సీఎం బజారు భాషా మాట్లాడటం సహించరాని విషయమన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతో కృషిచేసిన మాజీసీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేయటం ఏంటనీ ప్రశ్నించారు. రైతుబంధు విషయం ఇంతవరకు ప్రస్తావనకు కూడా రాలేదన్నారు. అనంతరం ఆర్డీవో సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సిర్పూరు తాలుకా కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, మోయిన్, ఆవుల రాజేందర్, అంబాల ఓదెలు, సలీం, ముస్తాఫీజ్, మినాజ్, వివిధ మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని లేఖ

కాగజ్‌నగర్, ఆగస్టు 22: కాగజ్‌నగర్‌మున్సిపాల్టీలో సర్వేనెంబరు 147/2లోని కొన్నిరోజుల క్రితం కేటాయించిన ఇంటినెంబరు 1-16-552/4/3/ఎ/1ను మున్సిపల్ అధికారులు మూడురోజుల క్రితం రద్దుచేసిన విష యం తెలిసిందే. అయితే ఈనెంబరు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రాపెల్లి భాగ్యలక్ష్మి డాక్యుమెంటు నెంబరు 1103/2024ను వెంటనే రద్దు చేయాలని గురువారం కాగజ్‌నగర్ మున్సిపల్‌కమిషనర్ అంజయ్య ఆసిఫాబాద్ రిజిస్ట్రార్ కార్యాలయానికి లేఖరాశారు. ఈలేఖలో ఈ భూమి ప్రభుత్వందని తెలిపారు. రూ.4కోట్ల స్థలాన్ని ప్రయివేటువ్యక్తులు హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంటడంతో అధికారులు స్పందించి దిద్దుబాటు చర్యకు శ్రీకారం చుట్టారు. ఇందులోభాగంగా ఇంటినెంబరును రద్దు చేయటం, ఇంటి నెంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్న డాంక్యుమెంటును రద్దుచేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

'రైతు భరోసా' ఇచ్చేదెప్పుడు?



- వానాకాలం సీజన్‌లో అందని సాయం
- పెట్టుబడి కోసం అప్పులు చేస్తున్న రైతులు
- రెండో విడత ఎరువులకైనా డబ్బులు అందేనా?

చింతలమానేపల్లి, ఆగస్టు 22: చెప్పిన మేరకు పంట రుణాలను మాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పథకం కింద పెట్టుబడి సాయం ఎప్పుడు ఇస్తుందోనని రైతులు ఎదురు చూస్తున్నారు. వానా కాలం సాగు మొదలై రెండు నెలలు దాటినా రైతు భరోసా పథకం అమలు ఊసేలేదు. రైతులు పెట్టుబడి కోసం బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటుండగా అందుకు వీలులేని వారు ప్రైవేటు అప్పులపై ఆధారపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018వానాకాలం సీజన్ నుంచి రైతుబంధు పథకాన్ని అమలు చేసింది. ఎకరాకు ఐదు వేల చొప్పున రెండు సీజన్లలో కలిపి పదివేల రూపాయలు పెట్టుబడి సాయంగా అందిస్తూ వచ్చింది. గడిచిన ఆరు సంవత్సరాలలో వానాకాలం, యాసంగి సీజన్లలో 12 సార్లు రైతులకు క్రమంతప్పకుండా పెట్టుబడి సాయాన్ని అందించింది. 2023-24యాసంగిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు బంధు పథకం కింద ఎకరాకు ఐదు వేల చొప్పున జిల్లాలోని రైతులకు 219.5 కోట్ల రూపాయలు పెట్టుబడి సాయంగా అందించారు.



● జిల్లాలో 4,60,196ఎకరాల్లో వానాకాలం సాగు..

జిల్లాలో ఈ వానాకాలం 4.6లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. 3.5లక్షల ఎకరాల్లో పత్తి పంట, 59,200ఎకరాల్లో వరి పంట, 38,239ఎకరాల్లో కంది, మిగతా 12వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే 4లక్షల ఎకరాల్లో పంటలు సాగు ప్రారంభమయింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా ఎకరాకు రూ.7,500 రూపాయలు పెట్టుబడి సాయంగా ఇస్తే సుమారుగా 256కోట్లపైనే లబ్ధి చేకూరనుంది. గతం లో మాదిరిగా ఐదువేల చొప్పన ఇచ్చినా 219.5కోట్ల రూపాయల పైనే రైతులకు దక్కుతాయి. ఎన్ని ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతు భరోసా పథకం ఇవ్వాలి. అన్న విషయంలో ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోని కారణంగా పెట్టుబడి సాయం రైతులకు ఇంకా అందలేదు. రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి 28రోజుల్లోనే అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రైతు భరోసాపై దృష్టి సారిస్తుందని రైతులు ఆశిస్తున్నారు. నెలాఖరులోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే రెండోవిడత ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుక్కోవడానికి అయినా ప్రభుత్వ సాయం ఉపయోగపడుతుందని రైతులు ఆశిస్తు న్నారు.

● రైతుల నుంచి అభిప్రాయాల సేకరణ..

ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఎకరాకు ఒక్కో సీజన్‌కు 7,500 రూపాయల చొప్పున 15వేల రూపాయలు పెట్టుబడి కోసం అందిస్తామని హామీ ఇచ్చింది. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు పథకం దుర్వినియోగం అయ్యిందని సాగులోలేని భూములకు, వెంచర్లుగా మారిన భూములకు, వందలాది ఎకరాలు ఉన్న బడా బాబులకు రైతుబంధు సాయాన్ని అందించారని విమర్శలు వచ్చాయి. ధనవంతులు, ఎగువ, మధ్య తరగతి వారికి భూస్వాములకు మాత్రమే రైతుబంధు సాయంలో పెద్దమొత్తం ముట్టిందని, చిన్న రైతులకు ఈపథకం కింద దక్కింది తక్కువేనని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రైతు భరోసా సహాయాన్ని ఎన్ని ఎకరాల భూమి ఉన్న వారికి ఇవ్వాలి అన్న విషయంలో అన్ని గ్రామాల్లో సమా వేశాలు ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అయితే ఈవిషయంలో ప్రభుత్వం ఇంకా ఒకనిర్ణయం తీసుకోకపోవడంతో రైతుభరోసా సహాయం వానాకాలం సాగు ప్రారంభమైనా అందలేదు.

జిల్లాలో పశుగణన పకడ్బందీగా చేపట్టాలి: కలెక్టర్


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఆగస్టు 22: జిల్లాలో పశుగణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, జిల్లాపశువైద్యాధికారి సురేష్‌తో కలిసి 21వ సమగ్ర పశుగణనలో భాగంగా పశువులకు అందించే వైద్యసేవలపై పశువైద్యాధికారులు, గోపాలమిత్ర సిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబరు 1నుంచి 31వరకు పశుగణన కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఇందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని తెలిపారు. పశువైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ వ్యాక్సినేషన్‌లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలన్నారు. మహిళాశక్తి పథకం ద్వారా మహిళా సంఘాలను ప్రోత్సహించే విధంగాగా డెయిరీ ఫార్మ్ ఏర్పాటుకు గేదెల కొనుగోలులో సహకరించాలన్నారు. అనంతరం అఖిలభారత పశుగణన కార్యక్రమం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పశుగణన నోడల్ అధికారి విజయకుమార్‌పాల్గొన్నారు.

యూనిట్లను త్వరగా ప్రారంభించాలి..

మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన మహిళాశక్తి పథకంలో యూనిట్లను జిల్లాలో త్వరగా ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాంతో కలిసి మహిళాశక్తి పథకంయూనిట్ల నిర్వహణపై ఏపీఎంలు, సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహిళాశక్తి పథకంలో భాగంగా జిల్లాకు కేటాయించిన యూనిట్ల నిర్వహణ త్వరగా ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళాశక్తి పథకం ద్వారా మహిళా సంఘాలను ప్రోత్సహించే విధంగా 23రకాల యూనిట్లను నిర్వహించేందుకు అవకాశం కల్పించామన్నారు. ఈ క్రమంలో అర్హతగల లబ్ధిదారులను గుర్తించి క్షేత్రస్థాయిలో యూనిట్లను ప్రారంభించే వవిదంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాఅదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, డీపీఎం సారయ్య పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి..

వనమహోత్సవంలో నాటిన మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాగ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో భాగంగా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవంలో నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించుకోవాలని అన్నారు. నాటిన ప్రతిమొక్కనూ కాపాడుకోవాలన్నారు. 'నాటుదాం- ఒక చెట్టు అమ్మ ఎరు మీద' అనే నినాదంతో ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, అదనపు అధికారి రామకృష్ణ, సహాయ ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, ఆగస్టు 22: ఎల్ఆర్ఎస్-2020 పథకంలో వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని అదనపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కమిటీ సభ్యులు, మండలపరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను లేఅవుట్ అనుమతులు లేని వాటిపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక విచారణ జరపాలని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ నీటిపారుదలశాఖ సంబంధిత భూములు, నాలా భూములు కొనుగోలు చేసిన వాటిరికార్డులను స్పష్టంగా పరిశీలించడంతో పాటు ఇళ్లస్థలాల పత్రాలు పరిశీలించాలని తెలిపారు. కమిటీ సభ్యులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వేచేయాలన్నారు. ప్రతి దరఖాస్తుదారుడి స్థలం ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. ఈ క్రమంలో సంబంధిత దరఖాస్తుదారుడికి ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విచారణలో ఎలాంటి పొర పాట్లకు తావులేకుండా స్పష్టమైన వివరాలు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీపీవో ఖమర్ హుస్సేన్, పట్టణ ప్రణాళికాధికారి, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు: ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ రూరల్, ఆగస్టు 22: ఎన్నికల్లో ఇచ్చినహామీల్లో కాంగ్రెస్ ఒక్కటికూడా నిలబెట్టుకోలేదని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆరోపించారు. రుణమాఫీ పూర్తి చేయలేదని పార్టీ అధిష్టానం పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని బస్టాండు ఎదుట తెలంగాణతల్లి విగ్ర హం పక్కన మాజీఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు సరస్వతితో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కటికూడా నెరవేర్చలేదన్నారు. రుణమాఫీ 100శాతం పూర్తికాలేదని చర్చకురావాలని సవాలువిసిరారు. కళ్యాణలక్ష్మి పథకంలో ఇస్తామన్న తులంబంగారం ఏమైందని, రైతుభరోసా 15వేలకుపెంపు ఎక్కడికి వెళ్లిం దని ఎద్దేవాచేశారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను, రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అలీబీన్ అహ్మద్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో కూర్చున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

శ్రీకృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేయండి

ఆసిఫాబాద్ రూరల్, ఆగస్టు 22: జిల్లాలో ఈనెల26న శ్రీకృష్ణాష్టమి వేడుకలను యాదవసంఘం సభ్యులు ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని యాదవసంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం స్థానికంగా ఆయామండలాల యాదవసంఘం నాయకులతో సమీక్షించారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ఆయా మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్‌యాదవ్, యాదవసంఘం నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఏజెంట్‌కు సన్మానం

శ్రీరాంపూర్, ఆగస్టు 22: ఆర్కే-5,6 గ్రూప్ ఏజెంట్‌గా పనిచేసి ఇందారం ఓసీపీ పీవోగా బదిలీపై వెళ్తున్న ఏవీరెడ్డిని ఆర్కే-6గని ఆవరణలో ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ యూనియన్ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనఏజెంట్ శ్రీధర్‌నుసైతం వారు సత్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శి ముస్కెసమ్మయ్య, సంఘం సదానందం, చిలుక రాంచందర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎస్ఆర్పీ-3 గనికి నూతన మేనేజర్‌గా వచ్చిన వెంకట్‌రావును టీబీజీకేఎస్ ప్రధానకార్యదర్శి కె సురేందర్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టంలక్ష్మణ్, సత్తయ్య, గోపి నాయక్, బాస్కర్, ఉత్తేజ్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.



'కార్మికుల సమస్యలు పరిష్కరించండి'

శ్రీరాంపూర్, ఆగస్టు 22: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా అన్నారు. ఏరియావర్క్‌షాప్, ఆటోవర్క్‌షాప్‌లో గురువారం వారు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం డీజీఎం రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పిట్‌కార్యదర్శి సదానందం, కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్‌రీజియన్‌కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్,పిట్‌సహాయకార్యదర్శి టిదామోదర్ పాల్గొన్నారు.

'రివైజ్డ్ పెన్షన్ ఇప్పించండి'

శ్రీరాంపూర్, ఆగస్టు 22 : తమకు రివైజ్డ్ పెన్షన్ ఇప్పించాలని సింగరేణి రిటైర్డ్ కార్మికులు కోరారు. ఈ మేరకు గురువారం వారు గోదావరిఖనిలోని సీఎంపీఎఫ్ కమీషనర్ పచోరిని కలిసి వినతిపత్రం అంద జేశారు. 01.07.2021నుంచి 01.08.2021 మధ్య సింగరేణిలో రిటైర్ అయ్యామని, ప్రస్తుతం తీసుకుంటున్న పెన్షన్ వేతన సవరణతో పొందడం లేదన్నారు. ఉద్యోగవిరమణ తరువాత తాము కేవలం పెన్షన్‌పైఆధారపడి జీవిస్తున్నామని, కుటుంబపరంగా, వైద్యపరంగా ఖర్చులున్నాయన్నారు. రివైజ్డ్ పెన్షన్ ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత కార్మిక సంఘం అధ్యక్షుడు గజెల్లివెంకటయ్య, గౌరవాధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, నాయకులు బాపయ్య, వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

'ఏఐటీయూసీ నాయకులను అరెస్ట్ చేయాలి'

శ్రీరాంపూర్, ఆగస్టు 22: గోదావరిఖనిలో జనగామ స్వప్న అనే మహిళా కార్మికురాలిపై దాడిచేసి గాయపర్చిన ఏఐటీయూసీ నాయకులను అరెస్ట్ చేయాలని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడారు. బాధితురాలు స్వప్న ఐఎన్‌టీయూసీ కార్యకర్త అయినప్పటికీ ఆయూనియన్ నాయకులు ఆమెకుబాసటగా నిలవకపోవడం వెనక పెద్దకుట్ర దాగుందని తెలిపారు. పోలీసులు స్పందించి దాడికి పాల్పడ్డ వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఏరియా కార్యదర్శి వి. అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం


ఓసీపీని పరిశీలిస్తున్న జీఎం(పర్యావరణం)

శ్రీరాంపూర్, ఆగస్టు 22: పర్యావరణ పరిరక్షణే ధ్యేయమని కార్పొరేట్ జీఎం(పర్యావరణం) ఏ మనోహర్ అన్నారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన బెల్లంపల్లి రీజియన్ భూగర్భ,ఉపరితల గనులకు చెందిన పర్యావరణ అనుమతుల గురించి సమీక్షించారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తోందన్నారు. దీనికి అవసరమైన ప్రణాళికలుసిద్ధంచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూజీఎం ఎన్ సత్యనారా యణ, ఏజీఎం(ఫైనాన్స్)మురళీధర్, ఇందారం ఓసీపీపీవో ఏవీరెడ్డి, ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

'పర్యావరణాన్ని ఎల్లప్పుడూ పరిరక్షించాలి'..

పర్యావరణాన్ని ఎల్లప్పుడూ పరిరక్షించాలని కార్పొరేట్ జీఎం(పర్యావరణం) ఎ మనోహర్ అన్నారు. గురువారం ఆయన శ్రీరాంపూర్ ఓసీపీని సందర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓసీపీలో దుమ్ము,ధూళి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్ట్ డంప్‌యార్డులో 2011నుంచి పెరిగిన ప్లాంటేషన్‌ను, ఈ ఏడాది నాటిన మొక్కలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి జీఎం, ప్రాజెక్ట్ అధికారి టి శ్రీనివాస్, ఎస్‌వోటు జీఎం ఎన్ సత్యనారాయణ, గని మేనేజర్ బి బ్రహ్మాజీరావు, ఏరియా అధికారులు, గని అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనం కోసమే హెచ్‌డీఎఫ్‌సీతో ఒప్పందం

జైపూర్, ఆగస్టు 22: కాంట్రాక్టుకార్మికుల ప్రయోజనం కోసమే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో ఒప్పందం చేసుకున్నామని ఎస్టీపీపీ జీఎం(పీసీఎస్)శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఎస్టీపీపీలోని కాంట్రాక్టుకార్మికులకు హెచ్‌డీఎఫ్‌సీబ్యాంకు ఖాతా ఓపెనింగ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ సహకారాలతో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోని కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనం కోసం ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇందులో కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌డీఎఫ్‌సీ అందిస్తున్న ప్రయోజనాలు ఏమనగా కాంట్రాక్టు కార్మికుడు ప్రమాదంలో మరణిస్తే రూ.20 లక్షలు , డెబిట్ ఒక్కసారి ఉపయోగిస్తే రూ.10లక్షల అదనపు బీమా పొందవచ్చన్నారు. ప్రమాదంలో చనిపోతే కుటుంబంలో 18సంవత్సరాల పిల్లలుండి చదువుకుంటే వారికి రూ.4లక్షల ఆర్థిక సహాయం పొందవచ్చన్నారు. ప్రమాదంలో అంగవైకల్యం వస్తే రూ.20లక్షల బీమా కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో అధికారులు ప్రసాద్, శ్రీనివాస్, ప్రభాకర్, ఠాకూర్ మోహన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

'అద్దె వాహనాలకు మళ్లీ డ్రా నిర్వహించాలి'

మందమర్రి టౌన్, ఆగస్టు 22: మందమర్రిలో అద్దెవాహనాలకు నిర్వహించిన టెండర్ డ్రాను మరోసారి నిర్వహించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు, మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ కార్యాలయంలో మాట్లాడుతూ అద్దె వాహనాలు పెట్టడానికి ఇటీవల కేకేఓసీలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు ప్రాధాన్యత ఇవ్వగా బినామీలకు దక్కాయని తెలిపారు. దీనివల్ల అర్హులైన నిర్వాసితులకు అన్యాయం జరిగిందని వారు ఆరోపించారు. దీనిపై సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల21న జరిగిన డ్రాను రద్దుచేసి లబ్ధిదారుల సమక్షంలో డ్రాతీయాలని తెలిపారు.

వేతనాల కోసం కాంట్రాక్టు డ్రైవర్ల ఆందోళన

మందమర్రి టౌన్, ఆగస్టు 22: మందమర్రి కేకేఓసీలో పనిచేస్తున్న కాంట్రాక్టుడ్రైవర్లు వేతనాలకోసం ఆందోళన బాటపట్టారు. రెండు రోజులుగా విధులు బహిష్కరించి జీఎం కార్యాలయంముందు ధర్నా చేపట్టారు. రెండునెలలుగా వేతనాలులేక అప్పులుచేసి కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. సీఐటీయూ నాయకుడు వెంకట స్వామి మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఆందోళన చేపడతామన్నారు. వేతనాలు చెల్లించే విధంగా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.